
జ్వాలాముఖి:
మంత్రాల దీవి
శ్రీసుధామయి

# జ్వాలాముఖి..మంత్రాలదీవి...

## శ్రీసుధామయి




**అది కపిలారణ్యం అని పిలువబడే దుర్గమమైన దట్టమైన అరణ్యం. ఎటు చూసినా ఆకసాన్ని తాకే  మహావృక్షాలు. వాటి నడుమ అల్లిబిల్లిగా అల్లుకున్న లతలు తీగలతో నిండి ఉంది. అక్కడికి సుమారు అరక్రోసు దూరంలో బల్లపరుపుగా ఉన్న ఎత్తయిన ప్రదేశం. ఆ ప్రదేశం పై భాగంలో కొండశిఖరంలా అగుపించే నిటారైన ప్రాంతం ఎంతో కాలంగా ఆకులు కప్పబడినట్టు ఉంది చుట్టూ అనేక లతలు తీగలు దట్టంగా అల్లుకుని ఉన్నాయి.**

ఒక్కసారిగా ప్రకృతి కన్నెర్ర చేసినట్టు భూమి కంపించడం మొదలైంది.అరణ్యంలోని  జంతువులు భీతిగా పరుగులు తీశాయి.పక్షులు ఆ ప్రదేశం నుంచి భయంతో ఆకాశంలోకి ఎగిరాయి.

ప్రచండమైన వేగంతో గాలిదుమారం మొదలైంది.వాయుదేవుడు మనోవేగాన్ని మించి పరుగులు తీస్తున్నట్టుంది.

ఆ ఈదురుగాలికి చెట్లు వణికిపోయాయి.మహావృక్షాలు భయంతో ఊగిపోవడం మొదలుపెట్టాయి.

ఆ ప్రచండవేగానికి వృక్షాలు నేలరాలుతున్నాయి. లతలు తీగలు విరిగిపడిన కొమ్మలు అన్నీ శరవేగంగా కొట్టుకుపోతున్నాయి.

పెద్ద రాతిగుహ...యుగాల వయసు ఉందనిపించేలా వున్న గుహ...ఆకులతో ఆ గుహకప్పబడి వుంది.అక్కడ ఒక గుహ వున్న ఆనవాలు కూడా లేదు.అటువైపు అడవిలో నివసించేవారు కూడా రావడానికి సాహసించరు.

ఆ గుహలో ఒక భీకరమైన అతి పురాతనమైన మహాశక్తి స్వరూపిణి జ్వాలాముఖిదేవి విగ్రహం వుంది.గుహ మధ్యభాగం నుండి జ్వాలాముఖిదేవి తల ఆకాశాన్ని తాకినట్టు వుంది.మెడభాగం వరకు గుహలో తలభాగం గుహపై భాగం నుంచి ...అక్కడ ఒక భీకరమైన అతి పురాతనమైన అమ్మవారి విగ్రహం బయల్పడింది. అత్యంత భీకరమైన రూపంతో నోటినుండి వెలువడుతున్న జ్వాలల రూపంతో చూపరులకు భీతి కొలిపేలా ఉంది. కుడిహస్తం అభయమిస్తున్నట్టుగా వామహస్తంలో జ్వాలలతో గావించబడిందా అన్నట్టుండే జ్వాలాపుష్పం ఉంది.

ఆ ఛాయలకు కూడా ఎవరూ రాకుండా జ్వాలాముఖిదేవి తన తీక్షణమైన చూపులతో చూస్తున్నట్టు ఉన్నది..ఆకులతో కప్పబడి ఉన్నందున గుహ కనిపించకుండా పోయినది.తలభాగం కనిపిస్తుంది.

ప్రచండమైన గాలి..దానికి తోడు దుమారం..మహావృక్షాలు

పెళపెళమంటూ నేలకూలుతున్నాయి.ఆ గుహ ప్రాంతాన్ని అనుకుని వున్న మహాపురి సామ్రాజ్యం కోసల రాజ్యం ..కుంతల రాజ్యం ప్రజలు ఈ ప్రకృతి వైపరీత్యాన్ని చూసి వణికిపోయారు.

ఆ ప్రచండమైన గాలులకు గుహమీద వున్న ఆకులు వృక్షాలు కొట్టుకుపోయాయి...ఒక్కసారిగా ఆకాశంలో మెరుపులు..ఆ మెరుపుల్లో ఆ గుహాభాగం తొలిసారి దర్శనమిచ్చింది...గుహమార్గం స్పష్టంగా కనిపిస్తోంది.ఆకాశాన్ని తాకుతున్నట్టున్న జ్వాలాముఖి అమ్మవారి తల.. అమ్మవారి ఉగ్రరూపాన్ని చూసి భయపడిన వరుణదేవుడు జ్వాలాముఖిదేవిని శాంతిపచేయడానికి కుంభవృష్టిని కురిపించాడు ..అమ్మవారితలను అభిషేకిస్తున్నట్టు.

తలకిందుగా నీళ్లు గుహలోకి వచ్చి చేరాయి...గుహమొత్తము నీటితో నిండిపోయింది...ఉరుములు మెరుపులతో ఆ ప్రాంతం ఒక్కసారిగా కంపించింది.

అదే సమయంలో మంత్రాలదీవిలో మహాక్షుద్ర మంత్రికుడు వకృటాసురుడు తన ముందు వున్న విచిత్రదర్శినిలో ప్రకృతి ప్రళయాన్ని చూసి వికటాట్టహాసం చేసాడు.పొడువాటిగడ్డం...మెడలో కపాలమాల... చేతిలో మంత్రదండం...మంత్రదండం పిడిభాగంలో కోరలుచాచిన పాముతల...జ్వాలాముఖి కొలువైన ప్రాంతానికి కొన్నిక్రోసుల దూరంలో వున్న ద్వీపకల్పంలో మంత్రాదేవిని చేరే సాహసదం ఏ శక్తికీ లేదు. క్షుద్రోపాసనతో క్షుద్రశక్తులను ఆవాహన చేసుకుని..భూమండలాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలని మరణహోమాన్ని సృష్టిస్తున్నాడు.అందులో భాగమే ఈ ఉత్పాతం....

ఈ ప్రళయాన్ని ప్రమాదాన్ని ఆపి జ్వాలాముఖిదేవిని ప్రసన్నం చేసుకునే వీరుడికోసం పంచభూతాలుఎదురుచూస్తున్నాయి.

***

# 2

*అడవిమధ్యలో అమ్మవారి కోవెలలా పర్ణకుటీరం...పచ్చికబయళ్ళు..పరుగులు తీసే హరిణిలు...లేగదూడలు..పాడినిచ్చే ఆవులు..పూల ఫలవృక్షాలతో ఆ ఆశ్రమప్రాంతం నిత్యశోభితమై వుంది.*

అది సుధర్మ మహర్షుల వారి గురుకులాశ్రమం. సకలశాస్త్రపారంగతులు సకలకళాకోవిదులు మహా మహిమాన్వితులు అయిన సుధర్ముల వారి వద్దకు పలుదేశాల రాకుమారులు మాత్రమే కాకుండా విద్యలపై ఆసక్తి ఉన్నవారు శిష్యులుగా చేరేవారు అక్కడ సకల విద్యలు నేర్చుకుంటారు. సుధర్ములవారు బీద ధనిక తేడా లేకుండా అందరికీ సమానంగా విద్యలను ప్రసాదిస్తూ నిష్ణాతులను గావించేవారు.

ఆశ్రమం అనేకరకాల పక్షుల కిలకిలరావాలతో ప్రశాంతవాతావరణంతో కూడి ఆహ్లాదకరంగా అగుపించేది.

ఆ వేళ అనేకదేశాల రాకుమారులు తమ విద్యాభ్యాసం ముగించుకుని ఆశ్రమం నుండి వీడ్కోలు తీసుకునే సమయం ఆసన్నమైంది.సుధర్ములవారు అందరినీ పిలిచి తమ తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించమని కోరారు. తమ తమ విద్యలలో

నిష్ణాతులైన అందరూ తమ నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.

కోసల యువరాజైన విజయుడి వంతు వచ్చింది. విజయుడు తన అనుంగుమిత్రుడు చిన్ననాటిచెలికాడు అయిన విక్రముడితో కత్తియుద్ధంలో తలపడ్డాడు.

ఆశ్రమవాసులు సహమిత్రులు ఖడ్గవిద్యలో ఆ మిత్రుల ...మహావీరుల సాహసం చూడాలని తహతహలాడుతున్నారు.

విజయుడు విక్రముడు గురువుగారి పాదాలకు నమస్కరించి బరిలోకి దిగారు.రెండుకత్తులు దూసుకున్నాయి,ఖడ్గవిన్యాసం మొదలైంది.

ఇద్దరూ హోరాహోరీగా కత్తియుద్ధంలో తలపడ్డారు. ఒకరికి ఒకరు ఏ మాత్రం తీసిపోని విధంగా తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

విజయుడు లాఘవంగా తన కరవాలాన్ని తిప్పుతున్నాడు. గాలిని కోస్తూ కంటికి కనిపించని వేగంతో ఒడుపుగా తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న తీరును చూసి సుధర్ములవారు మాత్రమే కాక సహాధ్యాయులంతా ఆశ్చర్యపోయి చూస్తుండిపోయారు. విక్రముడు కూడా తక్కువ తినకుండా విజయుడుతో సమానంగా ఉన్నాడు.

విజయుడి కరవాలం పైకి లేచింది.విక్రముడు కరవాలాన్ని నేలకూల్చడమే లక్ష్యంగా...

సరిగా అప్పుడు ఊహించని సంఘటన  ఒకటి జరిగింది.

ఎక్కడి నుంచి వచ్చిన ఒక రంగురంగుల చిలుక విక్రముడు చేతిమీద వాలింది...లిప్తకాలంలో విజయుడు తేరుకున్నాడు...తనకరవాలాన్ని నేలమీదికి జారవిడిచారు.

తను ఏమాత్రం ఏమరుపాటు చూపించినా తన కరవాలం ధాటికి ఆ చిలుక శరీరం నేలకూలిపోక  తప్పదు.

విజయుడు గెలుస్తాడని అనుకున్న సహామిత్రులు విక్రముడు గురుదేవులు సైతం ఈ దృశ్యాన్ని చూసి విస్తుపోయారు.

సుధర్ములవారు విజయుడిని దగ్గరగా పిలిచి ..

"కరవాలాన్ని నేలవిడిచావు,,అది నీ ఓటమి అని తెలియదా? అడిగాడు విజయుడు వినమ్రుడై"మన్నించాలి గురుదేవా..మీకు తెలియని మానవతాధర్మామా ?

క్షత్రియధర్మం కన్నా,గెలుపుకన్నా మానవతాఃర్మమే అన్ని ధర్మాలలో మిన్న అని మీరే సెలవిచ్చారు.నేను మీ శిష్యుడిని..ఈ చిలుక ఎచటి నుంచో మన ఆశ్రమానికి అతిథిగానో ఆశ్రయాన్ని కోరో..దారి తప్పో వచ్చి ఉంటుంది.నా గెలుపు కోసం రావాలని ఝుళిపిస్తే చిలుక ప్రాణం కోల్పోతుంది..నా కరవాలం ధాటికి నా మిత్రుడి హస్తం నేలరాలితే...నాకు గెలుపు కన్నా ఒకరిప్రాణం కాపాడడం రాజధర్మం కదా ఆచార్యా...అది మానవధర్మం కదా?చేతులు జోడించి అన్నాడు

" నీ సూక్ష్మబుద్ధికి ..నీ మానవతాధర్మానికి మిక్కిలి సంతోషం నాయనా..నీ తండ్రిగారు నాకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చాను..అస్త్రశస్త్ర విద్యల్లో నిష్ణాతుడివి అయ్యావు..,సకల విద్యాపారంగతుడివిగా ఈ ఆశ్రమం నుంచి వెళ్తున్నావు..

నీవు అన్ని విద్యలతో పాటు నేను నేర్పించని మానవతావిద్యను కూడా అభ్యసించావంటూ నీ ఉన్నతమైన మనసుకు కడుసంతోషం.నాయనా విజయ ఇప్పుడు నేను నీకొక మంత్రాన్ని ఉపదేశిస్తాను..ఈ మంత్రప్రభావము చేత నీవు కోరుకున్నది సంప్రాప్తిస్తుంది.ఆపదసమయంలో నిన్ను ఆదుకుంటుంది.ఈ మంత్రం ఒక్కసారి మాత్రమే పనిచేస్తుంది...ఇలా దగ్గరకు రానాయనా..నాకు నా

గురుదేవులు వారికి వారి గురుదేవులు ఉపదేశించిన ఈ మంత్రోపదేశం ఈ మంత్రశక్తి ఇప్పుడు నీకు ధారపోస్తున్నాను..స్వీకరించు" మంత్రాన్ని ఉపదేశిస్తాను అది నీకు అత్యవసరసమయాలలో ఒక్కసారి మాత్రమే ఉపయోగపడుతుంది

విజయదు చేతులు జోడించాడు...దుదములు కళ్ళు మూసుకున్నాడు.కమండలంలోని మంత్రజలని విజయుడి దోసిట్లోకి పడు..వేనవేల కాంతులతో మంత్రజలం విజయుడు దోసిలిలో నుంచి నేలమీద పడకుండా అదృశ్యమైపోసాగింది.

విజయుడిలో చిన్న గగుర్పాటు..తెలియని గొప్పశక్తి తెనాలికి వచ్చి చేరినట్టు అనిపించింది. అతని శాయిరాన్ని ఒక కాంతివలయం చుట్టేసింది...గురుదేవుల పెదవులు మంత్రాలను ఉచ్చరిస్తున్నాయి.. అవి గాలిలో ప్రయాణించి విజయదు కర్ణభేరిని తాకాయి.

***

బయల్దేరండి  నాయనలారా..విక్రమా నీ మిత్రుడికి చేదోడుగా ఉండి మిత్రధర్మాన్ని పాటించు...మీ మైత్రి కకాలం వర్ధిల్లుగాక." .అని విజయుడి వైపు తిరిగి..

"విజయోస్తు...నీ తండ్రి అభీష్టం మేర సింహాసనాన్ని అధిష్టించి జనరంజకమైన పాలనతో యశోచంద్రికలతో వర్ధిల్లు నాయనా"అని దీవించాడు.

# 3

ఇద్దరూ గురువుగారి దగ్గర సెలవు తీసుకుని తోటి సహచరులకు వీడ్కోలు చెప్పి బయల్దేరారు....

సరిగా అదే సమయంలో ఇందాకటి చిలుక వచ్చి సుధర్ముల పాదాల మీద వాలింది...

సుధాములు ఆ చిల్కను చేతుల్లోకి తీసుకున్నాడు .కనులు మూసుకుని దివ్యదృష్టితో వీక్షించాడు."ఓయీ చిలుకా నా మనసు అవగతమైంది..వెళ్ళు..నీకు శాపవిమోచనం  తథ్యం...విజయోస్తు"అని దీవించి గాలిలోకి వదిలాడు చిలుకను.

ఆ చిలుక గాలిలోకి ఎగిరి  ఆశ్రమం వదిలి తమ రాజ్యానికి బయల్దేరిన మిత్రుల్లో ఒకరైన యువరాజు విజయుడి భుజం మీద వాలింది.

విజయుడు ఆ చిలుకను తన చేతులలోకి తీసుకుని  " ఏ దేశవాసివి నువ్వు.? అడిగాడు నవ్వుతూ..

"మీరు సరే అంటే మీ దేశవాసిని"  చిలుక పలుకులు పలికింది

"మాటలాడు చిలుకవా...భళి భళి..మాతో వస్తావా.."విజయుడు అడిగాడు

"భలే భలే వస్తాను"చిలుక పలికింది

"అయితే నువ్వు .మా నేస్తానివి..మా విక్రముడికి కూడా" విక్రముడి వైపు తిరిగి అన్నాడు

అశ్వాలను  అధిరోహించారు మిత్రులిద్దరూ...విజయుడు అశ్వం తల భాగం మీద ఆసీనురాలైంది చిలుక.. ఆ శ్వేతాశ్వం తో పాటు విక్రముడి అశ్వం ముందుకు కదిలాయి....

***

రెండు అశ్వాలు  అశ్వవేగంతో   గాలితో పోటీపడి పరుగులు తీస్తున్నాయి.సంధ్యచీకట్లు ముసురుకుంటున్నాయి...ఒకచెట్టుకింద తమ  అశ్వాలను ఆపారు...చల్లటిగాలి వీస్తోంది.వృక్షాలు వింజామరలు అయ్యాయి.

"మిత్రమా ఈ చల్లగాలిలో ప్రయాణం చేసిన  బడలికలో అలిసిన మనదేహాలు విశ్రాంతిని  కోరుకుంటున్నాయి.మన అశ్వాలు  పరుగెత్తి పరుగెత్తి అలిసిపోయాయి"అన్నాడు విక్రముడు

"అవునవును అలిసిపోయాయి అలిసిపోయాయి"చిలుక వంతపాడింది విజయుడు అధిరోహించిన అశ్వం నుంచి రివ్వున ఎగిరివచ్చి విజయుడి భుజాల మీద వాలి.

"అవునవును నిన్ను తన తల మీద మోసిన నా పంచకల్యాణి అలిసిపోయింది  "అన్నాడు చిలుకను చేతుల్లోకి తీసుకుంటూ ..

"భలే భలే పంచకల్యాణి   ..మరి నేనెవరిని  మిత్రమా? చిలుక గారాలుపోతూ అడిగింది"

విజయుడు విక్రముడి  వైపు తిరిగే"నిజమే మిత్రమా..మన నేస్తానికి పేరే పెట్టలేదు కదూ..." అన్నాడు

"అవునవును అన్నప్రాసన చేసి పేరు పెడదాం"విక్రముడు నవ్వుతూ అన్నాడు

"మన చిలుకకు తగిన పేరేమి పెడదాము...? విజయుడి భృకుటి ముడిపడింది

ఆ చిలుక వీళ్ళవైపే చూస్తోంది

విజయుడు ఒక్కక్షణం కళ్ళుమూసుకుని కళ్ళు తెరిచి"ఈ రాజహంసకు

సరిపడు నామధేయమేమున్నది? అంటూనే  వెంటనే.."రాయంచ
,,:అన్నాడు
"బాగు బాగు రాయంచ బాగు "చిలుక తన రెక్కలు టపటపలాడిస్తూ
సంతోషాన్ని వ్యక్తం చేసింది.
విక్రముడు  చిలుక వైపు చూసి"రాయంచా..ఇకనుంచి నువ్వు మాలో
ఒకరివి..నీపేరు రాయంచ "అన్నాడు
"అవునవును ధన్యవాదాలు మిత్రులారా?రాయంచ చిలకపలుకులు
పలికింది.
"ఏమంటావు మిత్రమా?అన్నాడు విజయుడు
" చిత్తం మిత్రమా నీ చిత్తంలో అనిపించింది నాకు సమ్మతమే "అన్నాడు
విక్రముడు.
ఇద్దరూ కలిసి రాయంచా ...అని చిలుకను పిలిచారు. అది విన్న చిలుక
రెక్కలాడిస్తూ " నేను రాయంచ నేను రాయంచ "అని పలికింది. అది
చూసిన మిత్రులిద్దరూ మనస్ఫూర్తిగా నవ్వుకుంటూ ఆ చెట్టు కింద
విశ్రమించారు.
"ఈరాత్రికి ఇక్కడే విశ్రమిద్దాం..తెల్లవారి మన ప్రయాణం కొనసాగిద్దాం
..ముందు ఆకలి తీర్చుకుందాం  మిత్రమా"విజయుడు అన్నాడు
"అవునవును క్షుద్బాధ తీరకుండా కంటిమీదికి కునుకు కూడా రాదు
కదా? దగ్గరలో ఫలవృక్షాలు ఉన్నాయేమో చూద్దాం "విక్రముడు
అన్నాడు.
ఇద్దరు ముందుకు కదలబోతుంటే "మీరు విశ్రమించండి..ఇలా వెళ్లి  అలా
వచ్చేస్తాను ...ఫలవృక్షాల జాడ చిటికెలో పసికట్టేస్తాను? అంటూ గాల్లోకి
ఎగిరింది రాయంచ.

"ఇది మాములు చిలుక కాదు మిత్రమా..శాపవశమున ఈ రూపం ధరించిందని నా మది చెబుతుంది"

"నిజమే మిత్రమా..లేకున్నా ఇన్ని మాటలుపలుకు చిలుక ..అదియునూ గురుదేవుడి ఆశ్రమ ప్రాంతమున "వాళ్ళు అలా సంభాషణ కొనసాగిస్తూ వుండగానే  రాయంచ వీళ్ళ దగ్గరికి వచ్చి వాలింది.

"త్వరపడండి..మేలుజాతి రాజఫలాలు మామిడి..సీతాఫలం..నాకు మిక్కిలి మక్కువైన జామఫలాలు...." రాయంచ   పలికింది

***

ఫలములతో కూడిన తోట..రకరకాల ఫల వృక్షలు వున్నాయి.విక్రముడు విజయుడు తమకు కావలిసిన ఫలాలను తీసుకున్నారు...రాయంచ వైపు చూసారు..రాయంచ జామచెట్టు మీద వాలి జామకాయల రుచి చూస్తూ బావున్నవాటిని తన ముక్కుతో కొరికి తన మిత్రులకు అందిస్తున్నది.

"చిలుక కొరికిన జామరుచి బహుబాగున్నది కదా విక్రమా"అన్నాడు విజయుడు

రుచికరమైన ఫలాలతో ఆకలి తీర్చుకున్నాక అశ్వాలను  కట్టివేసి ప్రదేశానికి వచ్చి చెట్టుకింద విశ్రమించారు.

"మిత్రమా  నువ్వు నిద్రపో..నేను మెలుకువగా వుంటాను..క్రూరమృగాలు దాడి చేసే ప్రమాదం పొంచి వున్న అడవికదా "అన్నాడు విజయుడు

"లేదు మిత్రమా నువ్వు విశ్రమించు..నేను కాపలా వుంటాను"విక్రముడు అన్నాడు.

"మీరు ఇరువురూ విశ్రమించండి..నేను మెలుకువగా వుంటాను.. ప్రమాదం పొంచినప్పుడు మీకు తెలియజేస్తాను" రాయంచ చెప్పింది.

"భేష్ మిత్రమా..మాకు నువ్వు రక్ష...కాపలా..."నవ్వి రాయంచను తన భుజాల మీద పెట్టుకున్నాడు.
తర్వాత విక్రముడు విజయుడు చెట్టుకింద విశ్రమించారు.నిద్రలోకి జారుకున్నారు.
రాయంచ చిలుక పరిసరాలను గమనిస్తోంది.

***

ఆ అడవిలో దక్షిణం వైపు ఒక గుడారం వుంది..లోపల బందిపోట్లు వున్నారు..పేరుమోసిన గజదొంగలు..హిగ్గారీలుగా పేరుపడిన నరరూప హంతకులు..దారికాచి దోచుకుంటారు.అడవిమార్గంలో ప్రయాణించేవారిని ముఖ్యంగా పురుషులను స్త్రీరూపంలో ఆకర్షించి వారిదగ్గర వున్న ధనాన్ని దోచుకుంటారు...రాజ్యాలు మారుతూ అడవిప్రాంతంలో తమ బస ఏర్పాటు చేసుకుంటారు.
స్త్రీల రూపంలో మారువేషాలలో ఉండడం మూలాన రాజభటులు నుంచి తప్పించుకోవచ్చన్న ఉపాయం వారిది.
ముగ్గురు గజదొంగలు తమ రూపాలను మార్చుకుంటున్నారు . స్త్రీల వలే అలంకరించుకుని ముఖాన్ని వస్త్రంతో కప్పేశారు.కేవలం వారి కళ్ళు మాత్రమే కనిపిస్తున్నాయి .స్త్రీల వస్త్రధారణలో ఉండడం మూలాన వారిని పోల్చుకోవడం కష్టం.

# 4

*నలుగురు బాటసారులు అడవి మార్గంలో వస్తున్నారు...*

వారి తలపాగాల్లో వరహాల మూటలు వున్నాయి. పేరుమోసిన నగల వర్తకులు.రాజు అస్థానంలో వుండే ప్రముఖులకు ఆభరణాలు విక్రయించి వచ్చిన సొమ్మును వరహాలుగా మార్చుకుని వస్తున్నారు.దారిలో మధువు సేవించారు...అడవి గుండా తమ నగరానికి చేరుకోవడానికి బయల్దేరారు.

మధువు మత్తులో వారికి గాజుల గలగలలు వినిపించాయి.తలలు తిప్పి చూస్తే  గుడారం బయట నృత్యాన్ని చేస్తున్నారు.కొందరు మహిళలు. మధువు మత్తులో చిత్తైపోయారు..ఆటపాటల్లో చేయి కలిపారు.వారు ఇచ్చిన పానీయం  తాగి  మత్తులోకి జారుకున్నారు.వాళ్ళు పూర్తిగా మత్తులోకి జారుకోకుండానే స్త్రీల వేషంలో వున్న గజదొంగలు నగలవర్తకులను సోదా చేయడం మొదలుపెట్టారు...

వర్తకుల మత్తు దిగిపోయింది.పక్కనే వున్న నీటిమడుగులో తలలు పెట్టారు..మత్తు దిగిపోయింది.వెంటనే పారిపోవడం మొదలుపెట్టారు. హిగ్గారీలు చేజిక్కిన సొమ్మును చేజార్చుకోరు.,,ప్రాణాలు తీసయినా సాధించుకుంటారు...వర్తకులను  ఆయుధాలతో వెంబడించారు వర్తకులు పరుగెడుతూనే ప్రాణభయంతో రక్షించండి..రక్షించండి అంటూ అరుస్తున్నారు.

***

ఒక్కసారిగా ఉలికిపాటుతో కళ్ళు తెరిచాడు విజయుడు..అతనితో పాటే విక్రముడు కూడా..

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jwalamukhi+Mantrala+Deevi**

* * *